సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 22 డిసెంబర్ 2024 : పేజీలు 8


# మీటింగులంటూ కాలయాపన

**రోగులను పట్టించుకోని వైద్యులు, సిబ్బంది**
**వంటశాలగా మారిన ఆసుపత్రి ...అక్కడే వంటా - వార్పు**
**ఇదెక్కడి చోద్యమని విస్తుపోతున్న ప్రజలు**




తంబళ్లపల్లె మేజర్ న్యూస్. తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం పనితీరు అటకెక్కి పూర్వస్థితికి దిగజారి నేడు ఏకంగా ఆసుపత్రిలోనే డాక్టర్లు సిబ్బంది ఉండి ఓ గాయపడి ఆర్తనాధాలతో వచ్చిన రోగికి వైద్యం అందించ లేని దుస్థితి. మీటింగ్ పేరుతో మొత్తం సమావేశం నిర్వహించి వైద్యం కోసం పిలిచినా సకాలంలో రాకపోవడం దురదృష్టకరం. అనంతరం పండుగ పేరుతో ఆసుపత్రినే వంటశాలగా మార్చి కొందరు నర్సులు వట్టావార్పు నిర్వహించి పసందైన చికెన్ కూర వండుకొని సిబ్బందికి వండి వార్చారు. శుక్రవారం వరసతోపు పంచాయతీ బాలకవారిపల్లికు చెందిన రైతు రంగారెడ్డి తీవ్రంగా గాయపడి స్ట్రక్చర్ పై ఆసుపత్రిలో వైద్యం కోసం డాక్టర్లు, కనీసం నర్సులు కోసం వేచి చూశారు. చివరికి బాధితుడి ఆర్తనాదాలు చూడలేక బాధితుడు బంధువులు మీటింగ్ వద్దకు వెళ్లి రమ్మని చెప్పినా వెంటనే రాకపోవడం తో ఆసుపత్రిలోని బంధువులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆనక ఎప్పటికో ఓ నర్స్ వచ్చి వైద్యం అందించింది. గతంలో మీటింగ్ సమయంలో ఓ డాక్టరు కొంతమంది సిబ్బంది కచ్చితంగా డ్యూటీలో ఉండేవారు అయితే నేడు ఆసుపత్రిలో ఈ తంతు కొనసాగలేదు. బాధితులు పెద్ద ఎత్తున రోగి అర్ధనాదాలు చేస్తుంటే నీకు మీటింగ్ ముఖ్యమా అని దుయ్యబట్టారు. మీటింగ్ అనంతరం ఆసుపత్రిలో తాజాగా వండిన మాంసాహారం భోజనం ఆసుపత్రిలోని సిబ్బందికి వండి వార్చారు. ఈ వంటావార్పు కార్యక్రమాన్ని ఓ పండుగ పేరుతో ఓ నర్సు, ఓ డాక్టర్ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిసింది. గతంలో ప్రభుత్వాసుపత్రిలోనే ఓ నర్స్ కాపురం ఉండి ఆసుపత్రిలోని వస్తు సామాగ్రి, పూల కుండీలు సైతం మాయం చేసినట్లు గత రెండు వారాల క్రితం ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు చేసిన ఫిర్యాదులు డిసిహెచ్ఓ, అధికారుల విచారణలో వెల్లడయింది. తంబళ్లపల్లెలో కాపురం నుండి ఆసుపత్రిలో కాపురం ఉన్న నర్సును బయటకు పంపి ఆసుపత్రి సమస్యలు పరిష్కరిస్తూ గాడిలో పెడుతున్న గత మెడికల్ ఆఫీసర్ ను సాగనంపారు. అయితే నేడు ఆసుపత్రిలో సకాలంలో వైద్యం లేదు. ఉన్న సిబ్బంది ఎప్పుడు వస్తారు పని చేస్తారో లేదో తెలియదు. ఆస్పత్రిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆసుపత్రినే అత్తారింటిల ఇక్కడే వంటకాలు, భోజనాలు చేసుకుంటూ రోగులకు వైద్యం అందించడం దేవుడెరుగు వీరి ఆటలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు.

## 26 నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానం అమలు కావాలి



కడప, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఇన్ఫర్మేషన్ అధికారి డా. విజయ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల జెడ్పి అధికారులు, ఎంపిడిఓలు, టైపిస్టులు, సిబ్బందికి ఈ-ఆఫీస్ నిర్వహణపై ఎన్ఐసి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్ఫర్మేషన్ అధికారి డా.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. జెడ్పి, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు.. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ఈ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా.. అన్ని శాఖల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇక మీదట అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలన్నారు. ఇంకనూ ఆచరణలో లేని శాఖలు అందుకు సంబంధించిన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జెడ్పి సీఈవో, జెడ్పి కార్యాలయ ఏవోలు, ఎంపిడివోలు, టైపిస్టులు, ఎన్ఐసి టెక్నీకల్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల్లారా.... ఖబడ్దార్

**వైసిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**


**అభివృద్ధిని అడ్డుకుంటే - భవిష్యత్తులో బడితే పూజ తప్పదు**
**అభివృద్ధిని అడ్డుకోవడమే మీపనా?**




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ వైసీపీ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరించారు. శనివారం కూచి వారి పల్లె గ్రామపంచాయతీ, డి.బి.ఎన్‌పల్లెనందు పర్యటిస్తూ అట్టహా సంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకుల్లారా ఖబడ్దార్, రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడితే ఉక్కు పాలు కక్కిస్తా ఇలాంటి చర్యల వల్లే ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదని రాజంపేట నియోజకవర్గంలో అరాచకాలకు పాల్పడితే జైలు పాలు తప్పదని వైసీపీ నాయకులను హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పిరికేడు మట్టి కూడా వేయని వైసీపీ నాయకులకు ప్రజల్లోకి వచ్చే అర్హత కూడా లేదని రాజంపేటలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అంతకు ముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ, బ్యాండు వాయిద్యాల మధ్య అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, మండల ఏఈ, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పంచాయతీ సర్పంచ్ మంగమ్మ, 4లో


## కేసీ కెనాల్ ను ఆధునీకరించాలి

**కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ గురివిరెడ్డి**



చాపాడు మేజర్ న్యూస్ :- కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా రామలింగారెడ్డి వైస్ చైర్మన్ గా చాపాడు మండల సీనియర్ టీడీపీ నాయకులు ద్వార్సల గురివిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం శాలువా పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గురివిరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్ ఆయకట్టు రైతు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడానికి సహకారం అందించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి కడప జిల్లా ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. కేసీ కెనాల్ పొడవు 305 కిలోమీటర్లు గా ఉందని, కర్నూలు జిల్లాలో కేసీ కెనాల్ 234 కిలోమీటర్లు కడప జిల్లాలో 74 కిలోమీటర్లు ఉందన్నారు. కర్నూలు జిల్లాలో కేసీ కెనాల్ ఆయాకట్టు విస్తీర్ణం ఒక లక్ష యాభై ఎనిమిది వేల ఎకరాలు, కడప జిల్లాలో లక్ష ఎకరాల ఉందన్నారు. ఆయకట్టు తక్కువ అయినప్పటికీ కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలంటే కాలువలను ఆధునికరించాలన్నారు. అందుకోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. కేసీ కెనాల్ పనులు ఎక్కడెక్కడ చేయాలన్న దానిని డిసీలు పరిశీలించి

## క్రీడల్లో శ్రీ చైతన్య విద్యార్థుల జయకేతనం




చక్రాయపేట మేజర్ న్యూస్: శనివారం కడపలో శివ సాయి గ్రూప్, వేదాస్ ఇన్స్టిట్యూషన్ సంస్థ నిర్వహించిన 'వేదాస్ ఉత్సవం2024-25' డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో శ్రీ చైతన్య హై స్కూల్, వెంపల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. జూనియర్ బాలుర విభాగంలో ఖో- ఖో లో మొదటి బహుమతిని గెలుచుకొని పాఠశాల కీర్తి పెంచారు.అదేవిధంగా, సీనియర్ విభాగంలో వాలీబాల్ లో విద్యార్థులు రెండవ బహుమతిని సాధించి తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. విద్యార్థుల విజయానికి పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కడప జిల్లా లోని అనేక పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొనగా ఈ విజయాలు మా శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థుల క్రీడా ప్రావీణ్యానికి చక్కని ఉదాహరణగా నిలిచాయని తెలిపారు. మరియు ఈ విజయానికి క్రీడా ఉపాధ్యాయుల మార్గదర్శనం, విద్యార్థుల కఠిన శ్రమ ముఖ్య కారణమని పేర్కొంటూ వారిని అభినందిచారు.

## వై.యస్.జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి ఎమ్మెల్యే డా.దాసరి సుధ



గోపవరం, మేజర్‌న్యూస్ : శనివారం మండల పరిధిలో మాజీ ముఖ్యమంత్రి,వై.యస్. ఆర్.పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గోపవరం మండలం పి.పి.కుంట నందు నాయకులు ఏర్పాటు చేసిన వేడుకల లో పాల్గొని కేక్ కట్టింగ్ చేసిన ఎమ్మెల్సీ శ్రీ డి.సి.గోవింద రెడ్డ సార్, ఎమ్మెల్యే డా.దాసరి సుధ మేడం ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ తో విభేదించి సొంతంగా వై.యస్.ఆర్ పార్టీ నీ స్థాపించి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీ నీ అధికారం లోకి తెచ్చిన గొప్ప ప్రజా నాయకుడు జగన్ అని, అధికారంలోకి వచ్చిన వెంటనే కూడా నిరంతరం పేద,బడుగు,బలహీన వర్గాల అబివృద్ధి కోసం నిరంతరం పని చేసిన గొప్ప మహనీయుడు అని తెలపడం జరిగింది. గ్రామ స్థాయిలోనే సచివాలయం,రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి పారిపాలను ప్రజల చెంతకే తెచ్చిన గొప్ప వ్యక్తి జగన్ గారు అని, నాడు నేడు ద్వారా విద్యా వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బద్వేల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందరామిరెడ్డి, గోపవరం మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,యం.పి.టి.సి సరస్వతి,మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ,నాయకులు శ్రీ వెంకటేశ్వర్లు,వెంకట సుబ్బారెడ్డి,నరసింహ రెడ్డి, తశ్రీరాములు,పుల్లయ్య ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ 52వ జన్మదిన వేడుకలు




పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందల పట్టణంలోని స్థానిక టౌన్ సబ్ స్టేషన్ లో శనివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్మెన్లు, జేఎల్ఎంలు, విద్యుత్ సిబ్బంది అందరితో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా సంతోష్కరమని సుధాకర్ రెడ్డి తెలిపారు.

# జనహృదయనేత జగనన్న జన్మదిన వేడుకలు

**సంక్షేమ సారధి అభివృద్ధి ప్రదాత వైఎస్ జగన్**

**మున్సిపల్ కార్మికులకు దుస్తులు స్వీట్స్ పంపిణీ చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల హృదయాల్లో జనహృదయనేతగా సంక్షేమ సారధిగా అభివృద్ధి ప్రదాత ఒక చిరునామాగా నిలిచిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక బిఎసఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు జిల్లా ఎంపీ వినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుగా సకల దేవతల ప్రార్థనలు పూజలు నిర్వహించి, నాయకులు కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించేలా ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పులివెందుల మున్సిపల్ కార్మికులకు ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి సంక్షేమ సారధి అయిన వైయస్ జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజల మద్దతుతో వైయస్ జగన్ అన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేవరకు ప్రతి కార్యకర్త నాయకులు శ్రమించాలని, కూటమి ప్రభుత్వం అమలు చేయలేని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని, కూటమి నాయకుల దౌర్జన్యాలకు సరైన గుణపాఠం నేర్పుతామని, పులివెందుల నియోజకవర్గం లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అంతేకాకుండా మరి ఏ ఎన్నికలలో అయినా వైసిపి నాయకులు పాల్గొని వైసిపి సత్తా అంటే ఏమిటి అని టిడిపి నాయకులకు తెలియజేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్స్ కోడి రమణ, రాజశేఖర్, లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న షాహిదా కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులు అంబకపల్లి నారాయణస్వామి సిద్దయ్య, కనక, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ



చక్రాయపేట మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.చక్రాయపేట వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో వేంపల్లి మధర్ తెరిసా వృద్ధాశ్రమం లో వృద్దులకు పండ్లు పంపిణీ చేసారు జగనన్నకు వృద్దుల ఆశీర్వాదం ఉండేలా దివించాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల జేఎస్సి కన్వీనర్ లొమడ రామాంజనేయ రెడ్డి,బాలకృష్ణ, లొమడ జనార్ధన్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గల పల్లెను సందర్శించిన డిపిఓ రాజ్యలక్ష్మి

చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని స్థానిక బుగ్గలపల్లె పంచాయతీ నందు చేపట్టిన శానిటేషన్ మరియు క్లీనింగ్ పనులను డిపిఓ రాజ్యలక్ష్మి పరిశీలించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈనెల 26 మరియు 27 తేదీలో పర్యటనల భాగంగా మండల పరిధిలోని బుగ్గలపల్లె పంచాయతీని సందర్శిస్తారని, అందువలన అక్కడ జరుగుతున్న శానిటేషన్ మరియు క్లీనింగ్ పనులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కారి కుళాయి బాబు మరియు విస్తరణ అధికారి టివి సుబ్బారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## లీకేజ్ పైప్ లైన్ పనులు పూర్తి యధావిధిగా నీటి సరఫరా



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణానికి నీటిని సరఫరా చేయు నక్కల పల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జరుగుతున్న పైప్ లైన్ లీకేజి పనులు పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ డి రాముడు తెలిపారు. నేటి నుండి నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సం దర్భంగా మున్సిపల్ కమిషనర్ రాముడు లీకేజి పనులను పూర్తి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి. ఈ. చిదానంద రెడ్డి మరియు ఇతర నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్‌ఎస్‌లో పంటలపై సమీక్షా సమావేశం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు నందు ఏ ఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సునీల్ కుమార్ అధ్యక్షతన శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్,కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.వీరయ్య, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.అంకయ్య కుమార్,ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,అనంతరం శాస్త్రవేత్తలతో వివిధ పంటలైన శనగ, మినుము,ఉలవ,వరి, వేరుశనగ,బొప్పాయి, మామిడి,అరటి నీ ఆశించే చీడ పీడల నివారణ చర్యల గురించి డా.సునీల్ కుమార్,డా.మాధురి, డా. ఎస్. మానస మరియు డా.పీరు సాహెబ్ లతో చర్చించారు,ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ మానస ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, మామిడి లో చీడ పీడల నివారణ మరియు ఎరువుల యాజమాన్యం, జీవ ఎరువుల వాడకం గురించి కుప్లతంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యవసాయ డివిజన్ల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను తక్షణం బర్తరఫ్ చేయాలి : ఎన్ఎస్‌యూఐ




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని పార్ల మెంట్లో అనుచితంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను తక్షణం బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పీలేరు అంబేద్కర్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ బిజెపి కుల-మతో న్మాదం నశించాలని, అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం ఆయనను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. బిజెపి మతో న్మాద చర్యలు పెంచుమీరాయని మండిపడ్డారు. మనుధర్మ శాస్త్రాన్ని తమ రాజ్యాంగంగా మార్చుకొని అమలు చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని మండి పడ్డారు. ప్రపంచ దేశాలు మేధావిగా గుర్తించిన బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీ యుడని యావత్ ప్రపంచ భావిస్తోందన్నారు. ఆయన ఆశయాలను, ఆలోచ నలను అమలు చేస్తామని అంటూనే ఆయనకు బదులుగా దేవుడి పేరు స్మరించాలని చెప్పడం వెనుక అమిత్ షా అసలు ఉద్దేశం బట్టబయలైందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ను కించపరిచి భారతదేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన చెప్పారు. పార్లమెం ట్ లో అంబేద్కర్ ను అవమానించి నందుకు తక్షణం ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై కేంద్రం స్పందించకపోతే తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గుచేటు అన్నారు. దీంతో దళితులపై బిజెపి చూపిస్తున్న ప్రేమ ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరిచారని చెప్పారు. ఇది బిజెపికి ఏమాత్రం ఇష్టం లేదన్నారు. అందుకే రాజ్యాంగాన్ని సైతం మార్చడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర ఉందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలోకి నెట్టబడుతోందన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. అమిత్ షా పై తక్షణం చర్యలు తీసుకోక పోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండల కేంద్రం లో అంబేద్కర్ సర్కిల్ నందు మాజీ ముఖ్యమంత్రి వై .ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మొదటిగా జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం మండల ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదప్రజలకు అందించిన గొప్ప మహానేత జగన్ మోహన్ రెడ్డి అని కొని యాడారు. ఆయన సేవలు మరువలేమని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఎంపీపీ కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, రాధారెడ్డి, వైస్ ఎంపీపీ రమణా రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌గౌడ్, దొడ్డిపల్లి ఆనంద, అంబేద్కర్ అసోసి యేషన్ అధ్యక్షులు భాస్కర్, శివ, మెకానిక్ వెంకటేష్, నారాయణస్వామి, కృష్ణప్ప, అంబరీష్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## అలరించిన ముందస్తు క్రిస్టమస్ వేడుకలు




రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు పట్టణం లోని హెచ్ఎంఎం హైస్కూల్ నందు కరస్పాండెంట్ కేయం దేవసుందరం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యా యులు పుష్పరాజ్ పద్మజా మేరీ గ్లోరియా మల్లయ్య శివ శంకర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాదాపు 450 విద్యార్థులు పాల్గొని క్రీస్తు పుస్తక పుట్టుక తదితర అంశాలపై ప్రత్యేకంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు చిన్నారులకు వివరించారు బాల యేసు పడిన శ్రమ విద్యార్థులు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ ముందస్తు క్రిస్టమస్ వేడుకలను పాఠశాలలో నిర్వహించి నట్లు దేవ సుందరం అన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ప్రసాద్ పాస్టర్ సుందరం పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే నల్లారి కృషి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలోని ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు ఆర్టీసీ డిపో ఎన్ఎంయు నూతన గౌరవ అధ్యక్షు లుగా ఎన్నికైన యల్లెల రెడ్డిప్పరెడ్డి, యూనియన్ నాయకులు శనివారం కలికిరి నగిరి పల్లి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని శాలువాలు, పూలమాలతో ఆర్టీసీ కార్మికులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్, కండక్టర్లకు రోజుకు 150 రూపాయలు చొప్పున నైట్‌అవుట్ అల వెన్స్‌లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం జీఓ జారీ చేయడం జరిగిందని అన్నారు. దీనివల్ల ఆర్టీసి ఉద్యోగులకు నెలకు 4వేల నుండి 5 వేల వరకు అద నంగా ఆదాయం లభిస్తాయని ఆయన అన్నారు. అనంతరం యల్లెల రెడ్డప్పరెడ్డి ని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించారు. రెడ్డప్ప రెడ్డి మాట్లా డుతూ పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలోని కార్మికులకు ఇండ్ల స్థలాలు మం జూరు విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ దృష్టికి తీసుకో వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు రాష్ట్ర అసిస్టెంట్ కార్యదర్శి పి.వినోద్ బాబు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి ఎస్ ఎం రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు జి ప్రమీలమ్మ, పీలేరు డిపో అధ్యక్షులు సివి రమణ ఆర్టీసీ ఉద్యోగ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతి హై స్కూల్ నందు ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



పుల్లంపేట, మేజర్ న్యూస్ శ్రీ శివ పార్వతి హై స్కూల్ నందు నేడు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ అయిన సోము బాలాజీ బాబు యోగ గురువులు మందపల్లి శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగినది. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినంగా గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని ఏక గ్రీవంగా ఆమో దించింది., ఈ సందర్భంగా మొట్టమొదటి ధ్యాన దినోత్సవ ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించనున్నారని యోగా గురువులు శ్రీని వాసులు తెలియజేయడం జరిగినది. ప్రపంచ ఆధ్యాత్మిక గురువు మానవతా వాది గురు దేవ్ రవిశంకర్ ఐరాసాలో ధ్యాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్య క్రమం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం కానుంది. మానవుల శారీరిక మాన సిక ఆరోగ్యంలో గుణాత్మకమైన మార్పు తెచ్చి తద్వారా ప్రపంచ శాంతి సామ రస్యా లను, నెలకొల్పేందుకు ధ్యానం అత్యంత ఉపయుక్త మైనదనే విష యాన్ని దీని ద్వారా ప్రపంచం మొత్తం గుర్తిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ అయినటువంటి సోము బాలాజీ బాబు విద్యార్థులకు తెలియ జేశారు. తీవ్ర మైన ఒత్తిడి ఆందోళనతో పరుగుల కాలంలో ధ్యానం చేయడం వల్ల విద్యార్థు లకు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని దీనితో మనసు ప్రశాం తంగా ఉంటుందని ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాలను ధ్యానం పరిష్కా రాన్ని అందించగలరని బాబు తెలియపరచడం జరిగినది. కార్యక్రమంలో అలీ, రమణ, గీత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## రాఘవరాజపురంలో వైయస్ జగన్ జన్మదినం



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండ లంలోని ఆర్ఆర్‌పురం సబ్‌స్టేషన్ వద్ద దళిత నాయకులు సర్పంచ్ ఆర్‌వి రమణ ఆధ్వర్యంలో 52వ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వి రమణ మాట్లాడుతూ నిరుపేదల పక్ష పాతి నూరేళ్లు వర్ధిల్లాలని జైజగనంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బత్తలమణి, విజయ భాస్కర్, కాంతమ్మ, సాయిగణేష్, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు, ఎస్ షఫీ, లతీఫ్, మునీంద్ర, గణేష్, సుబ్బరాయుడు పాల్గొన్నారు. అనంతరం కేకు కట్ చేసి వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు పంచిపెట్టారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు రైల్వే కోడూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఈరోజు ఉదయం పట్టణం లో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం నందు, ఆయన పేరి ట ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు బట్టలు పంపిణి చేసి టోల్గేట్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు అభిమానులు కార్యకర్తలు నాయ కులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ప్రభుత్వ ఆసు పత్రి వద్ద వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొర ముట్ల శ్రీనివాసులు రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సినియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజా ఒడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా,రైల్వే బోర్డ్ మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, గుణిశెట్టి రమేష్, ఎక్స్ జడ్పీటీసీ మారెళ్ల రాజేశ్వరమ్మ, కార్య కర్తలు, సర్పంచులు, జడ్పీటీ సీలు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన



కె.వి పల్లె మేజర్ న్యూస్ బాలల హక్కులను కాపాడాలని కె.వి పల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప పేర్కొన్నారు. శనివారం కె.వి.పల్లి మండలం నూతన కాలువ పంచాయతీ చిన్న కమ్మి రెడ్డి గారి పల్లి వద్ద స్కూల్ పిల్లలకి బాలల హక్కులు, గుడ్ టచ్ బాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కల్పించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలైన జూదం గంజాయికి బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు. బాల్యవివా హాలు ఎక్క డైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కె.వి.పల్లి ఎస్సై చిన్న రెడ్డప్ప అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజు హైస్కూల్‌లో ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవం



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట పట్టణంలోని రాజు హైస్కూల్ ఈనెల 22వ తేది జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితంకు సంబంధించి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల సిఈఓ జీ.రఘురామ రాజు, హెడ్ మాస్టర్ వీ.మోహన్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్‌ఎండీ.హాబీబ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా గణితంపై మక్కువ చూపితే గణితం సులువుగా అర్థం అవుతుందని తెలిపారు. విశ్లేషణాత్మకంగా గణితం నేర్చు కోవాలని వారు విద్యార్థులకు సూచించారు. గణితంలో ప్రావీణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఒక్కమాటలో చెప్పాలంటే మానవ జీవితంలో గణితం ఒక భాగమని, గణితంలేని జీవితాన్ని ఊహించుకోలే మన్నారు. కార్యక్రమంలో గణితం ఉపాధ్యాయులు బాల గంగాధర్ నాయుడు, అంకయ్య, జయప్రకాష్, వెంకటేష్, జీ.లక్ష్మి, సునీల్ కుమార్ రెడ్డి, సుప్రియ పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు,కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

## తెదేపా యువ నాయకుడు జునైద్ అక్బరీ



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు, టిడిపి యువ నాయకులు జునైద్ అక్బర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని మాలేపాడు పంచాయతీ నందు శుక్రవారం రాత్రి వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బ్యానర్లను తెలుగుదేశం కార్యకర్త పొలంలో కడుతుంటే వద్దని చెప్పిందానికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారు.గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను రమేష్ మరియు గణేష్,చక్రపాణి,వెంకటరమణలను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ ఎన్నికల్లో చిత్తుగా ఓడిన వైకాపా నాయకులకు,కార్యకర్తలకు బుద్ధిరాలేదన్నారు.చేతనైతే మంచి చేయాలి కానీ,రౌడీల్లా వ్యవహరించడం సమంజసం కాదన్నారు.దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్యే రాగానే మాలేపాడు పంచాయతీలో పర్యటిస్తారన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు అధైర్యపడనవసరం లేదని ఆయన భరోసా కల్పించారు.తెలుగుదేశం నాయకులు గుర్రప్ప నాయుడు,నాగయ్య,సిద్ధప్ప,రఘుపతి నాయుడు, షంషీర్, బాబా, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,మల్లికార్జున నాయుడు,గురునాథ్ యాదవ్,ఖాసీం,మహేష్,జేసీబీ వేణు, చంద్రశేఖర,రెడ్డి ప్రసాద్,సహదేవ నాయుడు, రెడ్డి రాయల్, వేమయ్య, చెంద్రాయుడు, వేణుగోపాల్, మల్లికార్జున, డాన్స్ రెడ్డెప్ప, పూలకుంట్ల హరిబాబు,జావిద్,శ్రీరామ్ వినోద్, మంజునాథ్, రాజేష్, సందీప్, రఘురాం, ప్రభాకర్, ముజీర్, సాయి, ఇంతియాజ్, మల్లి, యుగం ధర్, శివ, అజయ్, వెంకటేష్, మంజునాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : వైకాపా అధినేత,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి కితాబునిచ్చారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు తట్టివారిపల్లిలో సిద్ధల వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్వర్గీయ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సంక్షే మమే లక్ష్యంగా వైయస్సార్ పార్టీని స్థాపించి 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నవరత్నాలు సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు అన్నిరంగాల వారికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందజేశారన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వై.ఎస్.జగన్ ఆ భగవంతుడు ఆశీస్సులు, ప్రజల అభిమానంతో ఇలాంటి పుట్టినరోజులు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, 2029లో మరోసారి ఏపీకి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తట్టి నాగరాజ రెడ్డి, పోతపోలు సర్పంచ్ ఈశ్వరయ్య వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాల ఏర్పాటు,ఉద్యోగాల భర్తీకి కృషి చేయండి

## - మంత్రి కే.సవితమ్మకు పి.సురేంద్ర యాదవ్ విజ్ఞప్తి



కురబలకోట,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ పరిధిలో బిసి వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపి బీసీ సంక్షేమ శాఖ మంత్రి కే.సవితమ్మకు అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు.విజయవాడలో శనివారం మంత్రిని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి బీసీల సమస్యలను వివరించారు.గత వైకాపా ప్రభుత్వం అవలంబించిన విధానాలతో బిసి సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. బీసీ విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. బీసీ విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం వసతి గృహాలు ఏర్పాటు చేసి,అందులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరామన్నారు. అర్హులైన బీసీల కు సంక్షేమ పథకాలు వర్తింపజేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని, తద్వారా బీసీల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించామన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి బీసీ వసతి గృహాలు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే రాజంపేట పార్లమెంటులో పర్యటిస్తామని ఆమె తెలిపారన్నారు.

# వెలుగు సంస్థలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగే ముందుగా వెలుగు వార్డెన్ స్వీటీ వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిని, ప్రిన్సిపాల్ లీనా కుమారి, ఈ.సి మెంబెర్ సుజాత, సోషల్ వర్కర్ గీత ముఖ్య అతిథులుగా వేదికపైకి ఆహ్వానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ చెట్టు, అలంకరణ, పశువులపాక ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి. లీనాకుమారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక గీతాలాపనతో అందర్నీ అలరించారు. తరువాత పరిశుద్ధ గ్రంథం నుండి వాక్యాన్ని చదివి దాని సారాంశాన్ని అందరికి తెలియజేశారు. ఈ క్రిస్మస్ వేడుక సందర్భంగా చిన్నారులు కలసి జింగిల్ బెల్స్ పాటకు నృత్యం చేశారు. అనం తరం వెలుగు సిబ్బంది అందరూ కలసి నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకొన్నారు. చివరగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమం నందు వార్డెన్‌స్వీటీ, వెలుగుసిబ్బంది, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.


# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

సుండుపల్లె మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తిమ్మసముద్రం యువ నాయకులు హరితేజ ,మిషారీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తిమ్మసముద్రం కూడలిలో యువత పెద్ద సంఖ్యలో గుమిగూడి జగన్ జిందాబాద్ అనే నినాదాల మధ్య కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.జగన్ లేని లోటు ఇప్పుడు తెలుస్తోంది అని.పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు జగన్ మాత్రమే అని వారు కొనియాడారు.తిమ్మసముద్రం యువ నాయకులు రామాంజులు,అహమద్, సమీర్,సలీం,ఫహీం,మధు ,మహేష్ మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైసిపి నాయకుల్లారా.. ఖబడ్దార్

(మొదటి పేజీ తరువాయి)




ఎంపీటీసీ చప్పలి ఖాదర్ బీ, కమ్మ సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు, యూనిట్ ఇంచార్జ్ ములుగురు సుబ్రమణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడికల కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, పోలిచెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు నాయుడు, ఉప సర్పంచ్ మల్లికార్జున నాయుడు, టెక్సమో మల్లికార్జున నాయుడు, యూనిట్ ఇంచార్ దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు, ధరూరి చైతన్య నాయుడు, దాసరి కళాధర్, కమ్మ సంఘం ఉపాధ్యక్షులు నవీన్ నాయు డు, వేణు ముల్లగూరి, తారక్ పతకమూరి, సన్నపనేని మనీ, బూత్ కన్వీ నర్ రాజశేఖర్ నంబూరు, యోగి ముల్లగూరి, అంద్రాభార్గవ్, పోతుగుంట జయరాం నాయుడు, బూత్ కన్వీనర్ గొల్లపూడి సుబ్రహ్మణ్యంనాయుడు, మేడికొండు రవి కుమార్‌నాయుడు, ఎస్‌సుబ్బరాయుడు,మాజి సర్పంచ్ మల్లికార్జుననాయుడు, మలిరెడ్డి రమణానాయుడు, సిద్ధయ్య నాయుడు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, సాతపల్లె జడా శివకమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూ బకర్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పరశురాం నాయుడు, మండల ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, ఐ.టీడీపీ మేడా ముని, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# స్వయంబు నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..!



బద్వేల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మార్గశిర మాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలంకారం నిర్వహించడం జరిగినది,తదుపరి పలువురు ప్రముఖులు వీడియో కాల్ ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ దినము స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రావణి స్వామి గారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు వేకువ జామున5:30 గంటలు చేరుకోనీ ఆలయ పురోహితుల ఆధ్వ ర్యంలో స్వాతి నక్షత్రంలో స్వామివారి అభిషేక కార్యక్రమం స్వామివారిని దర్శించుకొన్న భక్తుల కు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు,ఋణ బాధలు తొలగిపోతాయని మనసు మమత మనశాంతి ప్రశాంతత ఉంటుందని ప్రగాఢ నమ్మకం స్థానిక ప్రజలు స్వామివారి అభిషేక కార్యక్రమం అనంతరం మూలవిరాటుకు ప్రత్యేక పూల అలంకరణలతో అలంకరించి భక్తులకు స్వామివారి దర్శించుకున్న భక్తులకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంకు సహకరించిన వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది.



## ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిపోయే నాయకుడు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ



గోపవరం, మేజర్‌న్యూస్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.ఆర్.పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.దాసరి సుధ ముందుగా నెల్లూరు రోడ్డు లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నందు పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని పేదలకు మంచి చేసేందుకు శక్తి ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థించడం జరిగింది. ఆ తర్వాత సిద్ధవటం రోడ్డు లోని శాలోమ్ అనాథశ్రమం నందు కేక్ కట్టింగ్ చేసి అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జగనన్న 5 సంవత్సరాలు పరిపాలన ఒక స్వర్ణ యుగం లాంటిది అని,రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు కుల మత బేధం లేకుండా పార్టీలతికంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగింది అని తెలిపారు. ప్రజల వద్ద కే పరిపాలనను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఒక గొప్ప నాయకుడు అని కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ గురుమోహన్, పార్టీ సగర విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాయికృష్ణ, మాజీ చైర్మన్ మునెయ్య,సీనియర్ నాయకులు పోలి రెడ్డి, పుత్తా శ్రీరాములు, కేశవ రెడ్డి ఆయా వార్డు కౌన్సిలర్స్ మరియు ఇన్చార్జిలు శివయ్య,బాబు, 12 ఇంచార్జి నాగేశ్వర్ రావు, రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, 17వవార్డు కౌన్సిలర్ సత్యనారాయణ 14వ వార్డు ఇంచార్జి మౌలాలి, చెన్నకృష్ణ రెడ్డి, రఘు రామ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌ను విజిట్ చేసిన డిఎస్పి రాజేంద్రప్రసాద్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్ ను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ శనివారం సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది. అలాగే పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సీఐ మరియు ఎస్సైకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి, ఏఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేల్ ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు



బద్వేల్, మేజర్‌న్యూస్: వై.యస్.ఆర్ జిల్లా యస్.సి.సెల్ జిల్లా అధ్యక్షుడుగా నియమించిన సందర్భముగా స్థానిక వైసీపీ కార్యాలయము నందు శనివారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్వేంకటేశ్వర్లు ఎమ్మెల్యే డా.దాసరి సుధాని మర్యాదపూర్వకంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలు అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు శ్రమిస్తాననే నమ్మకంతో వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం చాలా ఆనందదాయకం అదేవిధంగా జిల్లాస్థాయిలో ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం వల్ల కార్యకర్తలు అన్నివేళలా అందుబాటులో ఉంటనని ఆయన తెలిపారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నన్ను నియమించేందుకు కృషిచేసిన బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా తదితర పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యేని పూలదండశాలవాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ వైసీపీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీరు పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుని పదవిలో కొనసాగేలా నియమించారు అన్నారు. ఈ సందర్భంగా మధ్యలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడి ని వెంకటేశ్వర్లు అభినందించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు






చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు పురస్కరించుకుని మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి హాజరయ్యారు. మొదటగా స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జననేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అలాగే చెన్నూరు జాతీయ రహదారి కొత్తరోడ్డు పై వైసీపీ సీనియర్ నాయకులు పెడబల్లె గణేష్ రెడ్డి, యువనాయకులు పెడబల్లె ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్,ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్ (చిన్నా),ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,ఎంపీటీసీలు దుంప నాగిరెడ్డి,ఎర్రసాని నిరంజన్ రెడ్డి,సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్,ఎస్.నారాయణరెడ్డి, కళ్యాణ్,నాయకులు సుబ్బారెడ్డి,అల్లి శ్రీరామ్మూర్తి,శ్రీనివాసరాజు,నీలం శ్రీనివాసులు రెడ్డి,భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు అన్వర్, రబ్,అస్రత్,ఉప సర్పంచ్ జుమాన్,పండు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ ను ఆధునీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఇవ్వాలని దానిని ప్రభుత్వానికి పంపి చైర్మన్ గారి సహకారంతో ఆధునికరణ చేపడతామన్నారు. కేసీ కెనాల్ 120 సంవత్సరాలు చరిత్ర గలదని పూర్వం ఇందులో బ్రిటిష్ వారు స్టీమర్లు తిరిగేవన్నారు . చాపాడు, ఏటూరు ,కొండపేట కాల్వలను ఆధునికరించాలన్నారు. అందుకు ఎమ్మెల్యేల సహకారంతో కృషి చేస్తామన్నారు. కేసీ కెనాల్ నీటి కోసం కాలువలు మీద పడుకునే నేను వైస్ చైర్మన్ కావడం సంతోషదాయకమన్నారు. కేసీ కెనాల్ గట్టుపై జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నీటి సంఘం చైర్మన్లు టిడిపి నాయకులు బోరెడ్డి రమణారెడ్డి, నారపరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరియు కేసీ కెనాల్ అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు చెప్పక పోతే చర్యలు తీసుకొంటా

### జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పక అలాంటి ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి హెచ్చరించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే రికార్డులను పరిశీలించి విద్యా బోధనపై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు టైం టేబుల్ వారిగా సబ్జెక్టులను బోధించాలని ఆదేశించారు. టైం టేబుల్ వారిగా విద్యార్థులకు విద్యను అందించక పోతే చర్యలు తీసుకొంటానని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను మేరకు టైం టేబుల్ ను వేయడం జరిగిందని చెప్పారు. బాలికల పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు చెప్పే వారు లేక పోవడంతో ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. మంచి తనంగానే పని చేయించుకోవాలని ఉద్దేశంతో ఉపాధ్యాయులకు కోరుతున్నట్లు చెప్పారు. పాఠశాలను కూడ ఉపాధ్యాయులు కుటుంబం లాగా భావించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరగాలని చెప్పారు. అందరూ కలిసి కట్టుగా సమైక్యంగా ఉండి పని చేస్తే పాఠశాలకు మంచి పేరు వస్తుందని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎంపై ఇచ్చిన పిర్యాదును కూడ విచారించి ఆర్జెడికి నివేదిక పంపిస్తాను అన్నారు. గత ఎడాది నుండి విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. 5 మంది ఉపాధ్యాయులు ఉండి కూడ విద్యార్థులకు పాఠాలు చెప్పక పోవడం మంచి పద్ధతి కాదన్నారు. విద్యార్థుల క్షేమం కోరే ఉపాధ్యాయులకు టైం టేబుల్ వేస్తున్నట్లు చెప్పారు. అనంతరం హెచ్‌ఎం నారాయణమ్మకు కూడ డిఇఓ తగు సూచనలు ఇచ్చారు.

## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైయస్ జగన్

### నల్లేరు విశ్వనాథరెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రజల కోసం అమలు చేస్తానని మాయమాటలు చెప్పి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా పరిపాలన చేస్తుండడం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయి కేవలం ఆరు నెలలు గడవకముందే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడం జరుగుతుందన్నారు. వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అభిమానులు కార్యకర్తలు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, విశ్వనాథ్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సికేదిన్నెలో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కడప రాయచోటి రింగ్ రోడ్ లో ఉన్న వైయస్,రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు కమలాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి,అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇలానే ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని వీటిని ఎండగట్టేందుకు జనం మధ్యలోకి మరోసారి జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల వైసీపీ వైసీపీ కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి నాయకులు గుత్తి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి,గూడా శేఖర్, కళా యాదవ్, గజ్జల ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ వెళ్ళే దారిలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలి: శివ నారాయణ




జమ్మలమడుగు అర్బన్, మేజర్‌న్యూస్ :పట్టంలోని రైల్వే స్టేషన్కు వెళ్ళే దారిలో రోడ్డు సరిగ్గా లేదని అధికారులు ప్రజల సౌకర్యార్థం రోడ్డు మరమ్మతులు చర్యలు చేపట్టాలని ఆంధ్రపదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల. శివ నారాయణ తెలిపారు. శనివారం నాడు చేనేత సంఘం ఆధ్వర్యంలో దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు నిత్యం ఎక్కువ సంఖ్యలో రైల్వే ప్రయాణం జమ్మలమడుగు నుండి విజయవాడ,కడప,నంద్యాల ఇతర ఉర్లకు ప్రయాణాలు సాగిస్తున్నారు అన్నారు. అయితే రైల్వే స్టేషన్‌కు రావాలంటే నాగులకట్ట వీధి వరకు సిమెంటు రోడ్డు బాగుందని తర్వాత రోడ్డు అధ్వాన్నంగా వుందని అన్నారు. రాత్రి సమయాలలో రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రమాదాలకు కూడా గురవుతున్నారు అన్నారు. పగలు కూడా వాహనదారులు అటు వైపు వెళ్ళాలి అంటే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రజల సౌకర్యార్థం రోడ్డు వేయాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు నారాయణ,ప్రసాద్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వారసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన అందెల బాల ఓబయ్య



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : పెండ్లి మర్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించిన ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా గారు పార్లమెంట్లో అంబేద్కర్ గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వారు తక్షణమే వారి కేంద్ర మంత్రి పదవి కి రాజీనామా చేసి దేశంలోని అంబేద్కర్ వారసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. విజయ, అంబేద్కర్ సేవా సమితి చిన్న రాజు, రమణ, దేవ పుత్రుడు, రామయ్య, వెంకటసుబ్బయ్య, లారెన్స్, మొయిలాకాల్వ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించి న్యాయం చేయండి

### రెవిన్యూ సదస్సులో ఓ మహిళ వేడుకలు

చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : మా భూమి మాకు ఇపించి మాకు న్యాయం చేయాలని ఊటుకూరు రెవిన్యూ సదస్సులో మండల తాసిల్దార్ నాగేశ్వరరావుకు ఊటుకూరు కు చెందిన ఎస్సీ మహిళ గుర్రాల లక్ష్మీదేవి వినతి పత్రం సమర్పించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊటుకూరు రెవిన్యూ పొలంలోని సర్వే నెంబర్ 182/3%ఎ%-64 సెంట్ల భూమి ఉందని,మా భూమిని కడప నగర కార్పొరేషన్ లో ద్వితీయ శ్రేణి నాయకుడిగా చలామణి అవుతున్న ఓ కార్పొరేటర్ అతని అనుచరులు గత సంవత్సరం పోలీస్ స్టేషన్కు నాతో పాటు మా భర్త గుర్రాల రెడ్డయ్య మరియు మా కుమారుని పిలిపించి అప్పటి సీఐ రివాల్వర్ తీసి బెదిరించి మా 64 సెంట్లభూమిని మా దగ్గర నుంచి ఒక్కో సెంటు 88 వేలకు కొన్నట్టు కార్పొరేషన్ ద్వితీయ శ్రేణి నాయకుడు వారి అనుచరుల పేరుతో ఉన్న రెవిన్యూ స్టాంపుల పైన సంతకాలు చేయించుకున్నారు,ఈ విషయం ఎక్కడైనా చెబితే మీ కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించి మాభూమి అక్రమంగా వ్రాయించుకున్నారని తెలిపారు,ఇప్పటికైనా మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.


## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సుమో

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని చిన్నాయపల్లె గ్రామ సమీపం అగ్రహారం వద్ద ద్విచక్ర వాహనాన్ని టాటా సుమో ఢీకొట్టింది. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పంగా శ్రీనివాసులకు కాలికి గాయాలయ్యాయి. అతన్ని 108 అంబులెన్స్ ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




రాజుపాళెం, మేజర్ న్యూస్ : రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మంచి ఉద్దేశంతోరెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు శనివారం వాసుదేపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు రైతులు తెలిపిన భూ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని తహశిల్దార్ వెంకటేశ్వర్లకు సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎమ్మెల్యే రైతుల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు విజయ భాస్కర్ ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి గ్రామ రెవెన్యూ అధికారులు రాజశేఖర్ రెడ్డి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కర్ణాటక మద్యం, నాటు సారా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మొల కల చెరువు మండలంలో బైకు ద్వారా కర్ణాటక మద్యం, నాటు సారా తరలి స్తున్న ఇద్దరిని శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు మొలకలచెరువు ఎక్సేం జ్ సీఐ మాధవి తెలిపారు. సత్యసాయిజిల్లా, కొక్కంటి క్రాస్‌కు చెందిన మోహన్ నాయక్, పెద్దమండెం తుమ్మలవంక తండాకు చెందిన రవినాయక్ ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం, నాటుసారా తెస్తుండగా, మొలకల చెరువు - పిటీఎం రోడ్డులో నిందితులను పట్టుకుని, మద్యం, నాటు సారా సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితులను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు తరలించి, విచా రణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అనంతరం అరెస్టు చేశామని సీఐ మాధవి తెలిపారు

## మాధవ రెడ్డి, మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినవేడుకలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గం ముల కల చెరువు మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేర కు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు. ములకలచెరువు గాంధీ ఆఫీస్ వద్ద కేకు కట్ చేసి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకనుఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోవైయస్సార్సీపీ మం డల కన్వీనర్ మాధవరెడ్డి , జడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయిలీల, మంత్రి సిద్ధారెడ్డి, హనుమంత్ రెడ్డి, బాబాసాహెబ్, ఎంపీటీసీ చాను, ములకల చెరువు సర్పంచ్ రహమత్ బి, చౌడ సముద్రం సర్పంచ్ రాంబాబు, కోనంగి మం జుల రామనాథం, డాక్టర్ విశ్వ, సింగిల్ విండో చైర్మన్ సదా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వరకల ఆనంద్ కిషోర్, ఆన్సర్ భాష, పూల శ్రీనివాసులు, మండల నాయకులు వైయస్సార్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పాత బస్టాండ్‌లో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే,అన్నమయ్య జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథరెడ్డి పాల్గొ న్నారు. ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలు పుతూ కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అల్పా హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి - సిపిఎం



రాజంపేట, మేజర్‌న్యూస్:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ను కించపరిచిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, పందికాళ్ళ మణి డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం నాయకులు శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలి పారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం దళిత నాయకుడు కాదని అన్నారు. సర్వమానవ సౌభ్రాతృత్వం కోసం పాటుపడి ప్రపంచ మేధావి అని పిం చుకున్న అంబేద్కర్‌ను బిజెపి నాయకులు అవమానించడం శోచనీయమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటానుకోట్ల ఆరాధ్యదైవమైన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్‌ను చులకన చేసి మాట్లాడిన బిజెపి నాయకులు భేషరతుగా క్షమాపణ చెప్పి అమిత్ షా మంత్రి పదవి నుంచి భక్తురఫ్ కావాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వ ర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్య క్రమంలో సిపిఎం నాయకులు మల్లిఖార్జున, సుధీర్, నరసయ్య, మణి పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం



సిద్ధవటం మేజర్ న్యూస్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యటనను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు అతికారి క్రిష్ణ తెలిపారు. మంత్రి సిద్ధవటం రాక సందర్భంగా శని వారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలకేంద్రమైన సిద్ధవటం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని జన సేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధవటం పర్యటనలో హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ మేరకు పురావస్తు శాఖ కోటను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ సందర్శించునున్నారన్నారు. మంత్రి రానుండడంతో ఏర్పాట్లను ముమ్మరం చేశా మన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిద్ధవటం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నేతలు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్

మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజాసంకల్పయాత్రతో ప్రజల కష్టాల ను నేరుగా తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నవరత్నాలు అనే సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు.శనివారం 14వ వార్డులో కౌన్సిలర్ షేక్ షబానా ఆధ్వర్యంలో మాజీ సీఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన ఏకైన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనతి కాలం లోనే ప్రజల అభిమానాన్ని చూరగొన్న మాజీ సీఎం జగన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.



## కలికిరిలో జగనన్న జన్మదిన వేడుకలు



కలికిరి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను సీనియర్ నాయకులు మాజీ మార్కె పేడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతి పేదవాడు మనసులో గుర్తుండిపోయే విధంగా పరిపాలన సాగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తమ సేవలు కొనసాగించాలని కోరారు. సర్వోదయ వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కన్వీనర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం బ్రెడ్లు, పండ్లు పంచి పెట్టడం జరిగింది. రమేష్ రెడ్డి మాట్లాడుతూ జనం గుండెల్లో సుస్థిరంగా నిలిచి పోయి న నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరె న్నో జరుపుకోవాలని కోరారు. పల్లవోలు గ్రామం, గడి నందు ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు 15 కేజీల కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, మైనార్టీస్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మహల్ సర్పంచ్ రియాజ్, అద్దవారిపల్లి సర్పంచ్ గంగయ్య, హనీఫ్, రత్నశేఖర్‌రెడ్డి, వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ,సీనియర్ నాయకులు జుబేర్ అహ్మద్, జునేద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కాడ్మియంతో స్వర్ణకార వృత్తిదారుల ఆరోగ్యానికి ప్రమాదం



మదనపల్లె,మేజర్ న్యూస్ : అఖిల భారతీయ స్వర్ణకార సంఘం ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధుల కన్వినరుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హాజరయ్యారు.శనివారం పంజాబ్ రాష్ట్రం అమృతసర్ నందు జరుగుతున్న ఎన్నికలకు జాతీయ స్థాయిలో స్వర్ణకార సంఘం నాయకులతోపాటు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్,కాకినాడ జిల్లా అధ్యక్షుడు చెల్లూరి సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం సలహాదారులు పొన్నాడ బ్రహ్మానంద రావులు పాల్గొన డం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లా డుతూ బంగారు అబరణాలు తయారీలో కాడ్మియం వాడకంతో తద్వారా వచ్చే పొగ, ధూళి ద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలకు స్వర్ణకార వృత్తిదారులు గురౌ తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కల్పించు కొని స్వర్ణకార వృత్తిదారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని,అలాగే వారి కుటుంబాలకు విద్యా, వైద్యం సదుపాయాలు కల్పించాలని,ఉపాధి కోల్పో కుండా భరోసా ఇవ్వాలని కోరారు. జాతీయ అధ్యక్షులు బహుదూర్ సింగ్ వర్మ కు స్వర్ణకార వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

### ప్రకటన

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం తువ్వ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు రాయచోటిలోని అన్న మయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయ గలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రకటన

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం గ్రందేవాండ్లపల్లి గ్రామం లో వెలసిన శ్రీ కోదండరామాలయం ను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు రాయచోటిలోని అన్న మయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియ జేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# మిట్స్‌లో సర్వర్‌లెస్ రివల్యూషనుపై అతిథి ఉపన్యాసం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ వారు శనివారం ది సర్వర్‌లెస్ రివల్యూషనుపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుచిరాపల్లిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ వినయ్‌రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోనోలిత్స్,మైక్రోసర్వీసెస్ మరియు మోడరన్ ఆర్కిటెక్చర్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మనం ఒక వెబ్ పేజీని తయారు చేయుటకు మోనోలిత్స్ ఆర్కిటెక్చర్ అవసరమని,ఈ వెబ్ పేజీలో వివిధ మోడ్యూల్స్ ను తయారు చేయుటకు ఈ మైక్రోసెర్విస్ ఆర్కిటెక్చర్స్ అవసరమన్నారు.ఇటీవల అమెజాన్ ఒక కేస్ స్టడీని పంచుకుంది,ఇది మైక్రోసర్వీసెస్ అనుసరించడం ద్వారా వారు 90% ఖర్చును ఎలా ఆదా చేశారో హైలైట్ చేసింది.కొన్ని సంస్థలు మైక్రోసర్వీస్‌లను స్వీకరించడం ద్వారా మౌలిక సదుపాయాల ఖర్చులపై 30% వరకు ఖర్చు ఆదా చేసినట్లు కూడా నివేదించాయన్నారు.ఉత్తమ నిర్మాణం అనేది ఆత్మాశ్రయమని ప్రాజెక్ట్ నిర్దిష్ట అవసరాలపై ఆధారపడి ఉంటుందని ఇది రిమైండర్‌గా పనిచేస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక ల్యాండ్‌స్కేప్‌లో సర్వర్‌లెస్ కంప్యూటింగ్ పరివర్తన సామర్థ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ ప్లాట్‌ఫారమ్‌లు డెవలపర్‌లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ గురించి ఆలోచన లేకుండా అప్లికేషన్‌లను రూపొం దించడంపై దృష్టి పెట్టడానికి ఎలా సహాయ పడతాయో వివరించారు. సర్వర్‌లెస్‌తో, క్లౌడ్ విక్రేత ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్) అప్‌డేట్ చేయడం, భద్రతను నిర్వహించడం,సిస్టమ్ పర్యవేక్షణ మరియు ప్రణాళికా సామర్థ్యంతో సహా అన్ని సాధారణ మౌలిక సదుపాయాలను ఇందులో ఉంటా యనన్నారు. ఈ టెక్నాలజీపై మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,కో-ఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు.

# ఇండియా బుక్ రికార్డ్స్ అవార్డు పొందిన చిన్నారిని, తల్లిదండ్రులను అభినందించిన జిల్లా కలెక్టర్




రాజంపేట, మేజర్ న్యూస్: ఇండియా బుక్ రికార్డ్స్ లో చోటు సంపాదించి అవార్డు పొందిన అన్నమయ్య జిల్లా రాజంపేట ముకుందర్ గడ్డకు చెందిన వీఆర్వో షేక్ ముజీబ్, షేక్ మసుద బేగం దంపతుల కుమారుడు చి.షేక్ మహమ్మద్ ముష్బాక్ సిద్ధికిని, చిన్నారి తల్లిదండ్రులను కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లో చి.షేక్ మహమ్మద్ ముష్బాక్ సిద్ధికి తల్లిదండ్రులు కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలిశారు. తమ కుమారుడు చిన్న వయసు నుంచే ఎంతో చలాకీగా ఉండేవాడని... ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరాల వయసులో 27 రకాల పండ్లు, కూరగాయలు, జంతువులు, పక్షులను, వృత్తులను, వాహనాలను స్వాతంత్ర సమరయోధులు మనిషి శరీర భాగాలు బొమ్మలు, ఆకారాలు చర్యల పదాలు ఆంగ్ల అక్షరాల ఆల్ఫాబెట్స్ మనుషులు, జంతువులు పక్షుల శబ్దాలు చాలా స్పష్టంగా గుర్తించడంతో ఇండియా బుక్ రికార్డ్స్ వారు ఇటీవల బాలునికి అవార్డు జారీ చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. చిన్నారిప్రతిభ పాటవాలను మరింత ప్రోత్సహించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకునేలా బాగా చదివించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేళ సేవా కార్యక్రమాలు





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత, వైఎస్ఆర్సిపి పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైకాపా మదనపల్లె నియోజకవర్గ కన్వీనర్ నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు పేర్కొ న్నారు. శనివారం స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తల తో కలసి ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఙక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టడంతోపాటు పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కని,విని ఎరుగని రీతిలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్న ఘనత జగనన్నదేనన్నారు.గత ప్రభుత్వ పాలనలో జగన్ మోహన్ రెడ్డి పెద, బడుగు, బలహీన వర్గాల కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం ఎన్నో పథకాలతో తొర్పాటు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మనుజా కిరణ్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, మాజీ ఏపీఎండిసి చైర్పర్సన్ షమీం అస్లాం,లియాఖత్ అలీఖాన్, మదనపల్లి మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, సర్పంచులు ఆనంద పార్థసారథి, ఈశ్వ రయ్య, నాగరాజ రెడ్డి, మహేష్ బాబు,బాబ్ జాన్,తట్టి నాగరాజు రెడ్డి,సిద్ధల వేమారెడ్డి, సురేంద్ర రెడ్డి, మాధవ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,గిరిజా సాయి శేఖర్ రెడ్డి,రజనీ నరేంద్ర,వెంకట శివారెడ్డి,ఈశ్వర్ నాయక్,బీఏ ఖాజా,రేణుకమ్మ,సుగుణ ఆంజనేయులు, వినుతా భాయ్,కోటూరి ఈశ్వర్, కొత్తపల్లి మహేష్ బాబు,కొత్తిండ్లు హబీబ్, ఇర్ఫాన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కార్యక్రమంలో పెద్ద సంఖ్యన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గతంలో ఇచ్చిన జీవో రద్దు

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో గతంలో ఉన్న కమిటీ అవినీతికి పాల్పడిందని,గత సంవత్సరం 16వ తేదీన సబ్ కలెక్టరుకు,దేవాలయ శాఖ అధికారు లకు రాతపూర్వకంగా భక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేడు జీవో జీవ రద్దు చేస్తున్నట్లు వార్తలు రావడం సంతోషకరమని అయ్యప్ప దేవస్థానం ఉత్సవ కమిటీ ఆనందం వ్యక్తం చేసింది. 20 సంవత్సరాలుగా ఎన్నడులేని విధంగా పడిపూజ మహోత్సవం, గ్రామోత్సవం, అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులకు ఎటువంటి లోపాలు లేకుండా అయ్యప్ప దేవస్థానంలో జరుగుతున్నాయని ఉత్సవ కమిటీ తెలిపింది. గతంలో అవినీతికి పాల్పడిన రెడ్డప్ప రెడ్డి కమిటీ కమిటీ నుంచి ఆలయంలో అవినీతి అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేయవలసిందిగా దేవాదాయ శాఖ అధికారులకు అయ్యప్ప భక్తబృందం తరపున విన్నవిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఇమామ్‌లకు వేతనాల కొనసాగింపు చేయడం హర్షణీయం ..!

## తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా



బద్వేల్ టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని మశీదు ఇమామ్, మౌజన్ లకు అందచేస్తున్న వేతనాలను కొనసాగిస్తూ ప్రభుత్వం జీఓ జారీచేయడం హర్షణీయమని తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ముస్లింలకు ఎలాంటి నిధులు రావని వైసీపీ నాయకులు ప్రచారానికి తిప్పి కొట్టేందుకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాలను కొనసాగిస్తూ జీఓ జారీచేయడం హర్షణీయమన్నారు. చంద్రబాబు నాయుడు ముస్లిం ల పక్షపాతి అని, ఇమామ్ , మౌజన్ లకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అవశేష ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్ట మొదటి సారి వేతనాలను అందచేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు అన్యాయం జరిగిందన్నారు.దుల్హన్, తోఫా, మైనార్టీ కార్పొరేషన్ ఋణాలు తదితర పథకాలు అటకెక్కాయన్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు పరిపాలనలో ముస్లింలకు పెద్దపీట వేసి తిరిగి అభివృద్ధి పదాన పయనిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో సిరిగిరిపల్లె ముస్తఫా, మహబూబ్ బాషా, రఫి, మహ్మద్ రఫీ, సత్తార్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం

## కమలాపురం వైసిపిఇంచార్జ్ నరేన్ రామాంజనేయులు రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: వైసిపి అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి 52 వ పుట్టినరోజు వేడుకలను ఘనముగా నిర్వహించారు. స్థానిక బాలుర అనాథ క్షేత్రాలయంలో జెడ్పిటిసి సభ్యులు తురకపల్లి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే కేక్ కటింగ్, అనాథ బాలురకు అల్పాహారం ఏర్పాటు, పార్టీ కార్యాలయంలో వైసిపి రాష్ట్ర నాయకులు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్లను యాచకులకు వైసిపి ఇంచార్జ నరేన్ రామాంజనేయులు రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరేన్ రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ... వైసిపి హయాంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జగనన్న పకడ్బందీగా అవినీతికి తావులేకుండా అమలు పరిచారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం, మహిళా సంస్కరణలు, ప్రభుత్వ సంస్కరణలు లాంటి సంక్షేమ పథకాలు అమలుచేయడం లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను దారుణంగా మోసం చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో, వైసిపి మండల అధ్యక్షులు ఉత్తమ రెడ్డి ,రాజుపాలెం సుబ్బారెడ్డి, ఉప మండల అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు మారుజోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ , జడ్పిటిసి సభ్యులు సుమిత్ర రాజశేఖర్ రెడ్డి,మర్రి సుబ్బన్న, ఖాదర్ హుస్సేన, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రజకుల డిమాండ్ల ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి దృష్టికి రజకుల డిమాండ్లపైన ప్రతిపా దనాలు పెట్టడం జరుగుతోందని పలువురు పేర్కొన్నారు. శనివారం మంగళ గిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాల యంలో రజకుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి రజక కార్పొరేషన్ డైరెక్టర్ మదన్ మోహన్,కరాటే చంద్రలు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా రజకులు సమస్యలు అవకాశాలపైన సమగ్రంగా చర్చించడం జరిగింది. అందులో భాగంగా రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ముది మడుగు రామ్మూర్తి మాట్లాడుతూ రజకులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ఆలయాల్లోను నాయి బ్రాహ్మణు లకు ఇచ్చిన విధంగా రజకులకు అవకాశాలు కల్పించడంతోపాటు నామినేటెడ్ పదవుల్లోను అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎం.ఎల్.సి పార్టీ ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావు దృష్టికి స్థానికంగా రజ కులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీని ముది మడుగు రామ్మూర్తి శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. కార్యక్రమంలో పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం,తిరుపతి పార్ల మెంట్ కన్వినర్ అశోక్ కుమార్,రజక సాధికార కమిటీ సభ్యులు సత్యవేడు మునిరాజులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ సీఎం వై.ఎస్.జగన్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల సృష్టికర్త,ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బి.కొత్తకోట పట్టణంలోని కొండ కాంప్లెక్స్ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ద్వారకన్న యువ సేన సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించు కున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,పండ్లు,పంపిణీ చేసిన వైఎస్సార్ పార్టీ నాయకులు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టా రన్నారు.ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. కార్యక్రమం లో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, మాజీ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కంచి కళ్యాణ కుమార్ రెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రదీప్ రెడ్డి, జేపీసీ కన్వీనర్ రెడ్డి హరి,వైస్ ఎంపీపీ ఖాదర్ వలి, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, కో-ఆప్షన్ మెంబర్నాజర్, ఎం.వి. కృష్ణయ్య, భీమిగాని ప్రభాకర్ రెడ్డి,కంచి కోదండ, రాయల్ సలీం, తుమ్మగింజలు జనార్ధన్, పవన్,చిట్ట గౌతంరెడ్డి, సబ్జీ,జీవి రామకృష్ణ, జయ, బోయవీధి మంజు, రఫీ,సాయి,జైపాల్ రెడ్డి,అశోక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బిజెపి పటిష్టతే లక్ష్యం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంబూత్ కమిటీల ఎన్నిక పై మండల సమావేశం మండల అధ్యక్షుడు బాపూజీ ఆధ్వర్యంలో చిట్వేల్ మండలంలో బూత్ కమిటీల ఏర్పాటు సమీక్షా సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాజిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ హాజరైనారు ఆయన మాట్లాడుతూబూత్ కమిటీలు ఏ విధంగా ఎన్నుకోవాలి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో బిజెపిరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి అంటే పటిష్టమైన నాయకత్వం అవసరము కేవలం బిజెపికి మాత్రమే ఉంది అభివృద్ధి కే కాక ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్న పార్టీ బిజెపి అన్నారు కచ్చితంగా బిజెపిలో నిబద్ధతతో పనిచేయాలని ఆయన తెలియజేస్తూ గ్రామస్థాయిలో బూత్ కమిటీలు బాపూజీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి చేయాలని అన్నారుజిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు గారు జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర నాయుడు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మలానంద లక్ష్మి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుఆది లక్ష్మమ్మ మండల ఉపాధ్యక్షుడు నరసింహులు , కామిశెట్టి లక్ష్మి మరియు అంజన్న హాజరవడం జరిగింది

# టిడిపి నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటాం

## - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టిడిపి నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు స్పష్టం చేశారు.మండలంలోని మాలేపాడు పంచాయతీలో వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలను,ఆ పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డితో కలిసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడినా వైకాపా నాయకుల దౌర్జన్యాలు ఆగడం లేదన్నారు.టిడిపి కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దని హెచ్చరించారు.తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు.వైకాపా అధినేత పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీకి సంబంధించిన వారు టిడిపి వారి పొలాల్లో బ్యానర్లు ఏర్పాటు చేస్తుండడంపై అభ్యంతరం తెలపడంతో టిడిపి కార్యకర్తలపై మారణాయుధాలతో మూకుమ్మడి దాడి చేశారన్నారు.వైకాపా నాయకులు,కార్యకర్తలు ఒకటే గుర్తుపెట్టుకోవాలని ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉందని,దాడులు దౌర్జన్యాలకు పాల్పడితే తాట తీస్తామన్నారు.ఈ దాడికి పాల్పడిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని,దీనిపై ఎస్పీతో మాట్లాడి వెంటనే అరెస్ట్ చేయాలని కోరమన్నారు.మరోసారి టిడిపి కార్యకర్తల జోలికొస్తే తడాకా చూపిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు దొరస్వామి నాయుడు,దేవరింటి శ్రీనివాసులు,పఠాన్ ఖాదర్ ఖాన్,మహబూబ్ ఖాన్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరాజుపురం ప్రధాన రహదారిలో చెట్లు మాయం



రైల్వే కోడూరు (రూరల్ ) మేజర్ న్యూస్.రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురం ప్రధాన రహదారికి ఇరు ప్రక్కల ఉన్న చెట్లను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసి కొట్టి వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇందులో ఎటువంటి అనుమతులు ఉన్నాయా లేదా అటవి శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని రాఘవరాజపురం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తెలియజేశారు. ఏది ఏమైనాప్పటికీ అధికారంలో ఉన్న కొంతమంది అహంతో మాకు ఎవరుఎదురు అని చెట్లను నరికి వేశారని రాఘవ రాజుపురం గ్రామస్తు లు విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా అటవి శాఖ అధికారులు ఓల్టా చట్టాన్ని పరిశీలించాలని కోరుతున్నారు.

# ప్రకృతి సేద్యం మానవాళికి శ్రీరామరక్ష



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని మల్లూరు హైస్కూల్ నందు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రెడ్డన్న ఆధ్వ ర్యంలో ఈ ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించారు విద్యార్థుల ఉద్దేశించి మండల పకృతి సేద్యం టీం లీడర్ శ్రీ చందు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం చేయి రైతుల కృత్రిమ ఎరువుల వల్ల కృత్రిమ మందులను పంట పొలాల్లో వాడంతో పొలాల్లో పండినటువంటి పంటలను తినడం వల్ల అనారోగ్యం పాలు అవ్వడం జరుగుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు పకృతి ఎరువులను పంట పొలాల్లో వేసి పకృతి మందులను వాడటంతో చీడపురుగులను నాశనం చేయడమే కాకుం డా మంచి దిగుబడి రావడం వల్ల రైతుల గాని ప్రజలు కానీ ఇలాంటి పంట పొలాల్లో పడేటువంటి దినుసులను తినడంతో ఆరోగ్య వంతులుగా ఉంటారని ఆయన తెలిపారు కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యా యులు విద్యార్థి విద్యార్థులను రైతు మండల టీం పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం పుట్టినరోజు వేడుకలు





యర్రగుంట్ల మేజర్ న్యూస్ : శనివారం వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పట్టణ పరిధిలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు ఎం. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జోరుగా జరిగిందన్నారు. ప్రస్తుత చంద్రబాబు సర్కారులు ప్రజలు రైతులు ఇతర వర్గాల వారు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన హామీలను ఇప్పటివరకు ఒకటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కో ఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులు జయరామకృష్ణారెడ్డి, మాడిశెట్టి శివ, మల్లు కేశవరెడ్డి, హరికృష్ణ యాదవ్, రాంప్రసాద్ లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జననేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురంలో మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహనరెడ్డి వారి 52 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో దివంగత ముఖ్యమంత్రి వై యస్. రాజశేఖర్ రెడ్డి వారి విగ్రహనికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి వైయస్.ఆర్ నాయకులు కార్యకర్తలు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన అనంతరం పరిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఆతరువాత గురిజాల టర్నింగ్ వైస్సార్ మెమోరియల్ పార్క్ కుమ్మరాంపల్లి కాలనీలల్లో దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై యస్. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలతో అలంకరించడం జరిగినది. ఆ తరువాత ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ వి. రామమోహన్ రెడ్డి, వై. యస్. ఆర్ మండల నాయకులు వి. రాజగోపాల్ రెడ్డి, వి. అరవింద నాథ రెడ్డి, బి యన్. బ్రహ్మానంద రెడ్డి, శివ చంద్రా రెడ్డి, అశోక్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శివా రెడ్డి, సర్పంచ్ లు శివా రెడ్డి, పవన్ రెడ్డి, పి. రామమోహన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మహేశ్వర రెడ్డి నారాయణ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ లు జాఫర్, మనోహర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, రాజబాబు మరియు కృష్ణ రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మధు, ప్రతాప్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎం ఏ బషీర్, ఖాదర్ వల్లి, నజీర్, షబ్బీర్, హాజవల్లి మొదలకు వారు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఏడీకే గార్మెంట్స్ మాధవరాజు దుస్తులు వితరణ

**జగనన్న కీర్తి - విశ్వానికే దీప్తి**

**మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్**




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : జననేత జగనన్న జీవితం తెరిచి ఉంచిన పుస్తకమని, ప్రపంచంలో ఏ నాయకుడికి రాని కష్టాలు జగనన్నకు వచ్చినప్పటికీ, మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, అచంచలమైన ఆత్మబలంతో, అసంఖ్యాకమైన ప్రజాదరణతో, ప్రజాక్షేత్రంలో పోరాడి జనహృదయవిజేతగా నిలిచాడని, ప్రజా జీవితంలో జయాపజయాలు సాధారణమైనవని , రాష్ట్రానికి చీకటి రోజుల తొలగి, మళ్లీ వెలుగులు వచ్చేరోజు, ఆసువర్ణ యుగం మరెంతో దూరంలో లేదని , ఆదిశగా అందరూ కార్యోన్ముఖులు కావాలని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఏడికే గార్మెంట్స్ అధినేత, వైఎస్ఆర్సిపి నాయకులు మాధవరాజు ఆధ్వర్యంలో ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్, జగన్ జన్మదినోత్సవ కేకు కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం మాధవరాజు సమకూర్చిన దుస్తులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందజేశారు. జగన్ జన్మదిన సందర్భంగా అవయవాలులేని నిరుపేద వికలాంగులకు చేయూతనందించిన ఏ డీకే మాధవరాజును పలువురు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి సునీల్ ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,పౌరసరఫరాల మాజీ డైరెక్టర్ హాలు గంగాధర రెడ్డి, కోడి రమణ, ఇరికిరెడ్డి వీరారెడ్డి, కౌన్సిలర్లు కాంతమ్మ, రాజశేఖర్ రెడ్డి, కనక, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి క్షీరాభిషేకం పంచామృతాభిషేకం సహస్రనామార్చన ఆకు పూజ తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాస మాసం కావడంతో అంజన ఆలయంలో ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటూ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కొరకు విరాళం అభినందనీయం

**కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక బిఎస్ఎన్ఎల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప 20 వేల రూపాయలు, 21 వ వార్డ్ కౌన్సిలర్ కౌన్సిలర్ కోడి రమణ 20 వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలు విరాళాలను కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డిల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి విరాళాల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు విరాళాలు అందజేయడం అభినందనీయం అని, ప్రతి ఒక్కరు సామాజిక సేవా భావం తో స్వచ్చందంగా విరాళాలు అందజేసి నూతన భవనం పూర్తి చేసేందుకు సహకరించాలని విరాళాలు అందజేసిన చిన్నప్ప, కోడి రమణలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు దాతలు ముందుకు వచ్చి స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవల విస్తృత కు చేయూత అందించాలని ఆయన కోరుతూ, విరాళాలు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ లు కిశోర్, ఖాదర్ బాషా సేవాసమితి సభ్యులు బండారు రాజు, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



చక్రాయపేట, మేజర్‌న్యూస్:వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి తమ అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ ఫలాల రథసారధి జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకుంటామని ఆయన అభిమానులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ,ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు శంకర్ రెడ్డి, శీను, గంగయ్య, నరసింహులు, శ్రీనివాసులు.వైసిపి నాయకులు సభాపతి నాయుడు, లోమడ గంగిరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు**




వేంపల్లి, మేజర్‌న్యూస్: మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు వేంపల్లి సర్పంచ్ ఆర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి, కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మైనారిటీ నాయకులు మునీర్, వైసిపి నాయకులు సింగారెడ్డి భరత్ కుమార్ రెడ్డి కసిరెడ్డి ఆది కేశవరెడ్డి, సుమో స్టాండ్ అంజి, శామీర్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు .ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదగా వచ్చిన గిఫ్ట్ లను స్విట్స్‌ను పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో అంగన్ వాడి కేంద్రాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి ,కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి,సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, మునిర్, షేక్షావలి, రాజ్ కుమార్, నిస్సార్,రవి గౌడ్,రామచంద్ర రెడ్డి, మహేష్, శామీర్, మీగడ సుధాకర్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



తొండూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు బస్టాండ్ వద్ద శని వారం తాలుకా ప్రధాన కార్యదర్శి యాడికి దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి సర్పంచ్ గుజ్జుల గంగయ్య బి వెంకట్రామిరెడ్డి రజనీకాంత్ రెడ్డి మాజీ ఎంపిటిసి కొప్పుల శివశంకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల నాగేశ్వర రెడ్డి కొప్పుల బంగారు మునెయ్య నాయకులు తుమ్మలపల్లె సర్పంచ్ వి రామ సుబ్బారెడ్డి,బండి విష్ణువర్ధన్ రెడ్డి,టి రామాంజనీయ రెడ్డి మార్తల గురుమోహన్ రెడ్డి బసిరెడ్డి క్రిష్ణా రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ సమస్య ఏదైనా వింటాను చేస్తాను

## మీకు అండగా నేనుంటా ఎంపీ అవినాష్ రెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలు చిన్న పెద్ద కుల మత తారతమ్యం లేకుండా ఏ సమస్య అయినా తన దృష్టికి వస్తే వింటాను చేస్తాను మీకు అండగా తోడుగా నిలుస్తానని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద వైసిపి నాయకులు శ్రేణులు ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి స్వీట్ పంపిణీ చేస్తూ జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పలువురు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా, వాటిలో భాగంగా ఒక మరుగుజ్జు తన సమస్యలు చెప్పుకోవడానికి ఎంపీ దృష్టికి రావడంతో అతనిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి వద్ద కూర్చొని అతని సమస్య అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యలు తెలిపిన అతను ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవీ నుండి భర్తరఫ్ చేయాలి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : కేంద్ర మంత్రి అమిత్ షా ను మంత్రి పదవీ నుండి భర్తరఫ్ చేయాలని ఎస్పీఎఫ్ అధ్యక్షులు పైడేపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పులివెందులలోని ఎస్పీఎఫ్ కార్యాలయం నందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ ని కించపరుస్తూ దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినందుకు తక్షణమే ఆయన క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి భర్తరఫ్ చెయ్యాలి అంతేగాక భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న భారత రాజ్యాంగ సృష్టి కర్త, భారతదేశ సాంఘిక సంస్కరణల కార్యరంగంలో, రాజకీయాలలో ప్రభుత్వ అధికార వ్యవస్థలలో ఎన్నో కొత్త చట్టాలను ప్రజాస్వామిక విలువలను నూతన భావాలను ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామిక వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రపై చరగని సంతకం బాబా సాహెబ్ పార్లమెంటు వేదికగా అసహనంగా అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ బదులు దేవుడిని స్మరిస్తే ఏడు జన్మల పుణ్యం స్మరితుందని వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బీజేపీ మరోమారు అంబేద్కర్ పై తన నైజాన్ని పార్లమెంటు వేదికగా నిరూపించుకుంది అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే విధంగా మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని చూస్తుంది అన్నారు.అంబేద్కర్ అంటే కేంద్ర ప్రభుత్వానికి అంత భయమెందుకు అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగ ఫలాల కారణంగా బడుగు,బలహీన వర్గాల చెందిన వారు సగర్వంగా బతుకుతున్నారు.అంబేద్కర్ అంటే ఫ్యాషన్ కాదని అణగారిన వర్గాల నినాదం అన్నారు.అంబేద్కర్ ని కించపరుస్తూ దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినేవిధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా కు మంత్రి పదవిలో కొనసాగే నైతిక హక్కు ఏమాత్రం లేదని తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు అలాగే బాబా సాహెబ్ గారు భారత రాజ్యాంగాన్ని రచించుటకు రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కాలవ్యవధి జరిగిందని వీటికి అయినటువంటి ఖర్చు అక్షరాల 64 లక్షల రూపాయలని దేశ విదేశాలు తిరిగి ఆ అంశాలను క్రోడీకరించి ప్రకరణలు షెడ్యూల్స్ నియమ నిబంధనలను పొందుపరచడం జరిగిందని తమ బిడ్డలను కూడా పోగొట్టుకున్న మహోన్నతమైన శక్తి వ్యక్తి బాబా సాహెబ్ గారు అని దేశం అభివృద్ధి చెందాలంటే అద్దాల గోడలు రంగులు మేడలు కాదని యువత ప్రజల యొక్క నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధిని సింగిల్ పేపర్ కి డాక్టరేట్ పొందిన మహానుభావుడు పదహారు డిగ్రీలు చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి బాబాసాహెబ్ అని గుర్తించుకోవాలి మిస్టర్ అమిత్ షా , అమిత్ షా కు ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని తస్మా జాగ్రత్త అని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు

# శ్రీ రంగనాయకుడిగా దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వరుడు



వేంపల్లి మేజర్ న్యూస్: శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మొదటి శనివారం పంచలోహ కవచంలో శ్రీ ఆంజనేయ స్వామి దర్శనమిచ్చారని ఆలయ ఈఓ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామివారికి అభిషేకం,నక్షత్ర హారతి, కుంభహారతి,మంత్రపుష్పం, మహా మంగళహారతి,అర్చన తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు.అలాగే శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారికి శ్రీ రంగనాయకుడిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు.ధనుర్మాస పూజల్లో భాగంగా భక్తులు ప్రతి రోజు ఉభయదారలుగా పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు.ధనుర్మాసంలో ప్రతిరోజూ ఉదయం 5.00 గంటలకు ఆలయ అర్చకుల నేతృత్వంలో స్వామివారికి దేవదేవుని విశేష అలంకారాలు,పూజలు జరుగుతాయని తెలిపారు.

# అట్లూరులో మాజీ సిఎం వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



అట్లూరు, మేజర్‌న్యూస్: శనివారం రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అందులో భాగంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం లో వైసిపి మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్, జగనన్న అభిమానుల నడుమ శనివారం ఉదయం 11 గంటలకు అట్లూరు క్రాస్ రోడ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పార్టీ రంగులతో ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి హ్యాపీ బర్తడే జగనన్నా! అంటూ అరుపులు కేరింతలతో మాజీ సీఎం వైయస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అట్లూరు వైసిపి మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి విధంగా రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని పేద బడుగు బలహీన వర్గాలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించారని 2019లో ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లోనే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 1.34 లక్షల మందికి ఉద్యోగాలను ఇచ్చారని అదనంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి 2.60 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి దే నని అలాగే రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి డి.బి.టి, నాన్ డిబిటి ద్వారా 2.83,866 కోట్ల రూపాయలను అందించారన్నారు 2019 ఎలక్షన్‌లో ప్రకటించినటువంటి వైసీపీ మేనిఫెస్టోను చెప్పింది చెప్పినట్టుగా అమలుచేసి సంక్షేమ పథకాలను అందించారని అమ్మబడి, రైతు భరోసా వైయస్సార్ చేయూత, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలను మేనిఫెస్టోను పెట్టిన పథకాలను 100% అమలు చేసినటువంటి ఘనత దేశ చరిత్రలో కేవలం ఒకే ఒక్క నాయకుడు అది జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం 2024 ఎలక్షన్లలో అలివి గాని హామీలను మేనిఫెస్టోలో పెట్టి నోటికి ఏది వస్తే అది చెప్పి ప్రజలకు ఆశ కల్పించి అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు దాటినా కూడా ఇప్పటి వరకు ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెల కొందని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేసి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను మేనిఫెస్టోను గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు మేనిఫెస్టోను కూటమి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోలేక పోయిందని ఇప్పటికే ప్రజలలో ప్రభుత్వంపై అసంతృప్తి నెలకొందని రాష్ట్రంలో ఎలక్షన్‌లు ఎప్పుడు జరిగినా కూడా ప్రజల ఆశీస్సులు వారి ఓట్లు ద్వారా తిరిగి భారీ మెజార్టీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవిని చేపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల వైసీపీ కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజవోలు వెంకటసుబ్బారెడ్డి వేములూరు సర్పంచ్ ముడమాల గోవర్ధన్ రెడ్డి, కామ సముద్రం సర్పంచ్ ఆర్ వి వెంకట సుబ్బారెడ్డి, ముడమాల బాలమునిరెడ్డి, అందూరి రామక్రిష్ణా రెడ్డి, రొండా మల్లికార్జున రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హైలెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ జోగి రెడ్డికి అభినందనలు తెలిపిన వెంకట్రామిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : తుంగభద్ర హైలెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ గా ఎన్నిక అయిన మారెడ్డి జోగిరెడ్డి కి పులివెందుల మాజీపట్టణాధ్యక్షులు. మద్దూరు వెంకటరామిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి బి సి హెచ్ సి ఎల్ ప్రాజెక్ట్ చైర్మన్ గా ఎన్నిక అయ్యిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి తమ్ముడు మారెడ్డి జోగిరెడ్డి ని ఎన్నుకున్న కడప,కర్నూల్,అనంతపురం జిల్లా సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరి డైరెక్టర్లు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కడప,కర్నూలు జిల్లాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం




వేంపల్లె మేజర్ న్యూస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ లో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా తెలిపారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు ధ్యాన సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన సాధన ప్రతిరోజు చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం, మనశ్శాంతి లభిస్తాయని అన్నారు. అంతేకాకుండా వీటివల్ల ఎన్నో ప్రయోజనాలు పొందుతారని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగా గురువులు వి ఎల్ భారతి, శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ధ్యానాన్ని ఒక దినచర్యగా మలుచుకోవడం వలన కోపం తగ్గి, మానసిక ఒత్తిడి రాకుండా ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా ఏకాగ్రత పెరిగి అంతర్గత శాంతి, బుద్ధి కుశలత కలుగుతాయని వివరించారు. ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల చదువులో ముందంజ వేయడమే కాకుండా దేశంలోనే ఉత్తమ పౌరులుగా ఎదగవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, డీన్ వెల్ఫేర్ వెంకటేష్, క్యాంపస్ వైద్యులు ప్రభాకర్ రెడ్డి, మెడిటేషన్ ప్రతినిధులు బాబు రెడ్డి, కృష్ణయ్య , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, గొప్ప విజనరీ వైయస్ జగన్ జన్మదినం మన అందరికీ నిజమైన పర్వదినం అన్నారు. ప్రతి ఇంటిలోనూ కుటుంబ సభ్యుడుగా ప్రజల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్న ప్రజానా యకుడు వైయస్ జగన్ అని కొనియాడారు. కోట్లాది మంది అభిమా నుల గుండె చప్పుడు, ఆత్మస్థైర్యం వైయస్ జగన్ అని తెలిపారు. అటువంటి వైయస్ జగన్ జన్మదినం సందర్భంగా ఆయన పరిపూర్ణ ఆయురారోగ్యాలతో, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే నాయ కుడుగా ఎదగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారని, జగన్ గారి నేతృ త్వంలోని ప్రభుత్వం చేసిన మంచిపనులు, దేశంలో ఎక్కడా లేని విధంగా తీసుకు వచ్చిన సంస్కరణల వల్ల తిరుగులేని మెజారిటీతో విజ యాన్ని అందుకోవాల్సి ఉండగా , గత ఎన్నికల్లో అన్ని శక్తులు ఏకమై చేసిన చెప్పలేని అనేక కారణాల వల్ల అధికారానికి దూరమ య్యాము అని పేర్కొన్నారు. కానీ ఆయన మాత్రం ప్రజల పక్షాన నిలబడాలని, నిరుత్సాహం నుంచి ప్రజల క్షేమమే ధ్యేయంగా అందరినీ ముందుకు నడిపిస్తున్న గొప్ప నాయకుడని కొనియాడరు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపా ధ్యక్షులు సీఎం భాష చెన్ను రాజశేఖర్ జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి రాజీవ్ భాషా, రాళ్లపల్లి నరసింహులు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి.ఆర్.డి.ఏ - సీడప్ , డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో జాబుమేళా

## వెలుగు ఏపీఎం టి.గంగాధర్




కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం వెలుగు కార్యాలయం నందు నందు జాబ్ మేళా నిర్వహించబడినది. పృథ్వీరాజ్, వినోద్ కుమార్, నాగార్జున, శివరామిరెడ్డి, ఏపిఎం గంగాధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు . అలాగే, ఇలాంటి 'జాబ్ ఫెయిర్', ప్రతి నెల నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 78 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో ఎల్ డిక్సన్ టెక్నాలజీస్ కొప్పర్తి 27మంది, నవభారత్ ఫర్టిలైజర్స్ 13 మంది ,ఎల్ఐసి -3, మొత్తం 43 మంది ఎంపికయ్యారని ఏపిఎమ్ గంగాధర్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ పృథ్వీరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు సంస్థల ప్రతినిధులు, సుబ్బలక్ష్మి, మరియు వెలుగు సీసీలు, సిల్క్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ సాంబశివ పాల్గొన్నారు.


# చెన్నూరులో ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు పురస్కరించుకుని మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి హాజరయ్యారు. మొదటగా స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జననేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అలాగే చెన్నూరు జాతీయ రహదారి కొత్తరోడ్డు పై వైసీపీ సీనియర్ నాయకులు పెదబల్లె గణేష్ రెడ్డి, యువనాయకులు పెదబల్లె ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్,ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్ (చిన్నా),ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,ఎంపీటీసీలు దుంప నాగిరెడ్డి,ఎర్రసాని నిరంజన్ రెడ్డి,సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్,ఎస్.నారాయణరెడ్డి, కళ్యాణ్,నాయకులు సుబ్బారెడ్డి,అల్లి శ్రీరామ్మూర్తి,శ్రీనివాసరాజు,నీలం శ్రీనివాసులు రెడ్డి,భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు అన్వర్, రబ్,అస్రత్,ఉప సర్పంచ్ జుమాన్,పండు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరబ్ దేశాల నుండి కడపకు విమాన సౌకర్యం కల్పించాలి

## రాయలసీమ అంతర్జాతీయ విమానాశ్రయ సాధన కమిటీ..



కడప, మేజర్‌న్యూస్: కరువు నేల రాయలసీమ ప్రాంతాల నుండి అరబ్ దేశాలకు వివిధ ఎక్కువ మంది పేద ప్రజలు తమ జీవన ఉపాధి కోసం ఒక జీవన ఆధారానికి అరబ్ దేశాలకు కడప నుండి విమాన సౌకర్యం కల్పించాలని రాయలసీమ అంతర్జాతీయ విమాన సాధన సమితి అధ్యక్షులు మాస్ మస్తాన్ షేక్ కోరారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రజలు వేరే రాష్ట్రాల విమానాశ్రయాలకు వెళ్లి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రధానమంత్రి మోడీ దయ తలచి రేణిగుంట,కడపకు విమానాశ్రయం సౌకర్యం కల్పించాలని కోరారు. రేణిగుంట లేనిపక్షంలో కడపకైన విమానాశ్రయం కల్పించాల ని రాయలసీమ ప్రాంతం తరఫున హిమానాయా శాఖ మంత్రి రామ్మో హన్ నాయుడుకు రాయలసీమ ప్రాంతం ఎంపీలు కృషి చేయాలని కోరారు

# తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్‌లో రెండు బహుమతలు కైవసం




వేముల, మేజర్‌న్యూస్ : ఝార్ఖండ్ రాష్ట్రం ధన్బాద్ నగరం డి.జి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత 53 వ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ లో మొత్తం 19 మైనింగ్ కంపెనీల నుండి మొత్తం 33 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో యు. సి. ఐ. ఎల్ తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం కూడా పాల్గొనడం జరిగింది.ఈ పోటీలలో తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం మొత్తం రెండు బహుమతలు సాధించినది. మొదటి బహుమతి రెస్క్యూ మరియు రికవరీ విభాగములో లభించింది మరియు రెండవ బహుమతి ఓవరాల్ విభాగంలో 3 వ అత్యుత్తమ జట్టుగా నిలిచి బహుమతి సాధించినది. తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ త చేతుల మీదుగా బహుమతి అందుకుంది.టీమ్ సభ్యులు రెస్క్యూ రూమ్ ఇన్చార్జి బి.విజయ నాయక్, ఎం.శ్రీనివాసుల రెడ్డి(కోచ్), కె.భాస్కర్ (కెప్టెన్),మరియు ఇతర సభ్యులసి.శివానంద రెడ్డి, టి.సతీష్, కె.శ్రవణ్,వై.శివరామిరెడ్డి,గురుమోహన్ రెడ్డి, కొప్పుల అనిల్, ఓ.ఖాజా ఐ.ఎస్.ఓ.హెడ్ డాక్టర్ కె.కమలాకర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది .తుమ్మలపల్లి మైన్స్ రెస్క్యూ టీం ను జనరల్ మేనేజర్ ఎం.ఎస్.రావు, డి.జి.ఎం సుమన్ సర్కార్,ఐ.ఎస్.ఓ హెడ్ డాక్టర్ కె.కమలాకర్ రావు,తుమ్మలపల్లి మైన్ ఏజెంట్ కిషోర్ భగత్,మైన్ మేనేజర్ బి.శ్రీను, ,ఝుదుగూడ మైన్ మేనేజర్ శేఖరం బాబు,తుమ్మలపల్లి మైన్ సేఫ్టీ ఆఫీసర్ కె.వి.మోహన్ రెడ్డి,భద్రదాస్, కె.గౌతమ్, వాసుదేవ రెడ్డి మరియు ఇతర అధికారులు అభినందించారు.

# జిల్లాస్థాయిలో డాన్స్ కాంపిటీషన్లో ప్రతిభ చాటిన గౌతం మాడల్ స్కూల్ విద్యార్థులు: కరస్పాండెంట్ లక్ష్మీరెడ్డి




జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని నాగలకట్ట లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు వల్లూరు వేదాస్ ఉత్సవ్ 2024-25 కడప జిల్లా స్థాయిలో జరిగిన డ్యాన్స్ కాంపిటీషన్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ఘనపరిచి మూడవ స్థాయి ప్రైజ్ ను సాధించడం చాలా గర్వకారణం అని గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంపాటి లక్ష్మిరెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. తమ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా స్పోర్ట్స్, డాన్స్ కాంపిటేషన్లు కూడా ఉన్నత స్థాయి ప్రైజులు సాధించాలని తెలియజేశారు. విద్యార్థులకు చక్కటి డాన్స్ ప్రాక్టీస్ అందించినటువంటి మాస్టర్ పవన్ కుమార్ ను కరస్పాండెంట్ అభినందించారు.3 వ ప్రైస్ సాధించినటువంటి విద్యార్థులను కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి అభినందించారు.

# చిలమకూరు యానాది కాలనీ సర్వే చేసి హద్దులు చూపించాలి

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలమకూరు గ్రామం యానాదుల కాలనీ ఇండ్ల స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్ చేశారు శనివారం చిలమకూరు రెవెన్యూ సదస్సులో యానాది కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం డిప్యూటీ తాసిల్దారు కు సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ మాట్లాడుతూ యానాదులు కాలనీ ఏర్పడి 40 సంవత్సరాలు అయినది కాలనీ ప్రక్కన చుక్కల భూములను తప్పుడు పద్ధతిలో అక్రమంగా అగ్రవర్ణాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని యానాది కాలనీ కూడా మా స్థలం అని బెదిరిస్తున్నారు సర్వే నెంబర్ 700-2%ఎ%2 చప్పిడి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులే కొల్లి డై కమలాపురం కోర్టులో కేసు వేశారు యానాది కాలనీ వాసులకు ఎటువంటి సంబంధం లేకపోయినా నలభై సంవత్సరాల క్రితమే ప్రభుత్వం రెవిన్యూ అధికారులు పట్టాలు పంపిణీ చేశారు పక్కా గృహాలు నిర్మించుకున్నారు ఆ ఇండ్లకు లెట్రిన్లు బాత్రూములు కట్టకుండా నిలిపివేశారు అదేవిధంగా 20 మంది బేస్ మట్టాలు ఇల్లు కట్టుకోకుండా దౌర్జన్యంగా నిలిపేశారు చప్పిడి ప్రతాపరెడ్డి వారి కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 700-1 700-2 701 702 709 820 821 తదితర సర్వే నెంబర్లలో చుక్కల భూములు నమోదు చేయించుకున్నారు ఆ భూములు రెవెన్యూ చట్ట ప్రకారం చుక్కల భూములు 12 సంవత్సరాలు సాగులో ఉండాలి నిబంధనలు ఉన్నాయి వాటి ఉల్లంఘించి సాగులో లేకుండా పంటలు వేయకుండానే గత తాసిల్దార్లు డాట్ ల్యాండ్ 22%ఝ% కింద రిజిస్ట్రేషన్ అనుమతించడం సరైనది కాదన్నారు వెంటనే ఆ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యానాది కాలనీవాసులు సుబ్బరాయుడు తిరుమలయ్య వెంకటేష్ సరస్వతి గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు

## కుందిచర్లపల్లి గ్రామంలో ఐదవ రోజు చేరుకున్న భాగవత సప్తాహం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలో కోమన్నోతల గ్రామపంచాయతీలోని మారుమూల గ్రామం లో ఉన్న కుందిలి చర్లపల్లి లో కొలువై ఉన్న శ్రీరామ ఆలయంలో శనివారం 5వ రోజు చేరుకున్న భాగవత సప్తాహం వెలిగండ్ల హరిహర భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం 23వ తారీకు ముగియనున్నదని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ రెడ్డి దత్త రాజ మునేంద్ర స్వామి, వీరాంజనేయరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి, చెర్లోపల్లి అమర్నాథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేనా



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : శనివారం చిలమకూరు గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రజలనుండి సమస్యలు రావడంతో పాటు సమస్యలు పరిష్కారం అయ్యేనా అంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ సభలు అంటూ సమస్యలు తీసుకొచ్చిన ఇంతవరకు సమస్యలు పూర్తి చేయకుండానే, రెవిన్యూ సదస్సులని ఏర్పాటు చేయటంతో ఏ సమస్యకు పూర్తిగా పరిష్కారం కాలేదంటూ ప్రజలు వాపోయారు. అందులోనూ మా భూములకు మేము మళ్ళీ చలానాలు కట్టి మళ్లీ చేయించుకోవడం ఏమిటంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కారం కానీ సదస్సులు ఎన్ని పెడితే ఏమి లాభం అంటూ సచివాలయం ఎదుట వాపోయారు.

## ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కస్పాండెంట్ కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతీల 20వ వార్షికోత్సవ వేడుకలను, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల క రెస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ మా వివాహము 2005 లో జరిగింది. అప్పటినుండి ఇంతవరకు భగవంతుని కృపలో ఉంటూ విద్యార్థిని విద్యార్థులకు చదువులందిస్తూ, 20 వ సంవత్సరములో అడుగుపెట్టాము. భగవంతుని సంకల్పంతో రాబోయే కాలమంతా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, కున్ను ,నుహాసులకు, విద్యార్థిని విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి, బంధువులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు, ప్రతి ఒక్కరికి ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగాలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని లింగాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. లింగాలమండలాధ్యక్షురాలు అలవలపాటి రమాదేవి ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో భారీగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు,లింగాల గ్రామ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**లింగాల లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

లింగాల మండలంలోని లింగాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. లింగాల మండలాధ్యక్షురాలు అలవలపాటి రమాదేవి ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్య మంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో భారీగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు,లింగాల గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములలో ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు

### మండల కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ

వేముల మేజర్ న్యూస్: ప్రజల గుండెల్లో శాశ్వతంగా తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి లు పేర్కొన్నారు.శనివారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల లో కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన పార్టీ కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి,జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలు గా వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ హర్ష వర్ధన్ రెడ్డి,నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు కార్యకర్తలు అభిమానులు మధ్య భారీ కేకును వారు కట్ చేసి జోహార్ వైఎస్ఆర్,జై జగన్,జై అవినాష్,జగన్ అవినాష్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల వల్ల నాయకులకి గౌరవం రావడం కాదు, నాయకుడు వల్ల పదవికి గౌరవం రావాలి, అలా పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని,వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం, ప్రజలతో మమేకమై ఉంటుంది అని, రాజశేఖర్ రెడ్డి మరణించి 15 సంవత్సరాలు అవుతున్న ప్రజల గుండెల్లో అతని ముద్ర చెరిపేయ లేకపోయారు అని అన్నారు. అలాగే ప్రజల గుండెల్లో శాశ్వతంగా తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాలనలో అన్నివర్గాల



ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,సర్పంచ్ చెన్నారెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, మధు రెడ్డి,కోఆప్షన్ మాండి మా పీర,గౌస్ పేర,బస్ సుబ్బారెడ్డి,రామ సుబ్బ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,గోపాల్,నగప్ప,శివ శంకర్ రెడ్డి,సహదేవ,వేమ నారాయణ,నారాయణ స్వామి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్షేమ పథకాల ప్రధాత, జనం గుండెల్లో కొలువైన జననేత,అమ్మ ఒడితో బిడ్డలకు విద్యను, ఇంటివద్దకే డాక్టర్‌ను పంపి పేద వారికి వైద్యాన్ని గడప వద్దనే అందించిన పేదల జీవితాల్లో వెలుగుల సంతకం.. జన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు మడలం నందు వైఎస్ ఆర్ పార్టీ కార్యాలయంలో వైసీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి లి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అంకన్న గారి గురువి రెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ, చిత్త రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, సగిలి సుదర్శన్ మాజీ సర్పంచ్ , కడప రమణ రెడ్డి రాంబాబు పగిడి తామస్ గుడిమే అమర్నాథ్ సర్పంచులు ఎంపీటీసీలు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.